రాగం : తాళం : గానం : సత్యయామిని

రచన : డా॥డి. కామేశ్వరరావు సంగీతం : కె. రామాచారి

# 189. ఊహ ఉయ్యాల

ప ॥ ఊహ ఉయ్యాలలూగింది ప్రేమా

ఊపిరై నన్ను లాగింది ప్రేమా

నిన్నలో ఇంతగా లేదు ఆనందమె

గుండెలో వింతగా పొంగె ఆరాటమే

తేనె వాగల్లె సాగింది నాలో ప్రేమా ॥ ఊహ ఉయ్యాల ॥

చ ॥1 ఏ చినుకు తాకిందో గాని – ఈ చిగురు సుమించే

ఏ చెలిమి వరించిందో గానీ – నా మది పులకించె

తొలిసారి నాలో కలిగింది ఏదో – కవ్వించు ఓ వింత మైకం

చెలరేగె నాలో ప్రణయాల భావం – పాడింది అనురాగ గీతం

సందెలో సొంపులె – కెంపులే చల్లగా

కందిపోయేనులే – చెంపలే మెల్లగా

ఈడు వచ్చింది చేసింది ఏదో మాయ ॥ ఊహ ఉయ్యాల ॥

చ ॥2 ఈ విరిసిన మందార పువ్వే – నా వలపు స్వరాలే

ఈ మురిసిన బృందావనాలే – నా కలల వరాలే

పరువాల ప్రాయం – పలికించు గేయం

పూసే వసంతాల దాహం

సిరిమల్లె అందం – చిలికించు గంథ౦

కోరేది ఓ తీపి స్నేహం

తోటలో పూలుగా – కొమ్మలే నవ్వగా

కోటి రాగాలుగా – తుమ్మెరే మారగా

ప్రేమ పుట్టాక అంతా మరింతేనేమో ॥ ఊహ ఉయ్యాల ॥